శ్రీకృష్ణవిజ్ఞానశతకము

13662

శ్రీరస్తు

శ్రీవైఖానస గ్రంథమాల

నవమానుబంధము

శ్రీకృష్ణార్యాష్టోత్తర శతకము.

శ్రీమాన్, కవికులతిలక

సుందరరాజ భట్టాచార్య విరచితము.

శ్రీమాన్, వాడపల్లి, కృష్ణమాచార్య విరచిత

ఆంధ్రపద్యసహితము

శ్రీవైఖానస ముద్రాక్షరశాలా ముద్రితము

ఈ గా శా ర హా ౯ ము.

1925

గ్రంథమాలా సంపాదకులు

శ్రీమాన్, కాలకలానిధి; ఉ. శేషాచార్యులు

సర్వస్వామ్యసంకలితము.

వెల. రూ. 0-4-0

విజ్ఞాపనము.

ఈ శతకమును రచించిన శ్రీమాన్ కవికుల తిలకులును, అనేక గ్రంథముల రచించినవారును అగు శ్రీయుత చిలత్తూరు, సుందరరాజభట్టాచార్యులవారి చరిత్రమును గురించి శ్రీ వైఖానస గ్రంథమాలా తృతీయ కుసుమమగు శ్రీ రామభద్రస్తుతి శతకమునందు తెలిపి యుండుట వలన వారి చరిత్రమును గాని, వారి యపార పాండిత్య వైభవంబులు గాని నేను తెలుపఁ బూనుట సూర్యునిం గాగడాతోఁ జూపుటవంటిదని తలంచి మానితిని.

ఈ శ్రీకృష్ణాష్టోత్తర శతకమును గూడ వారు రచించినదియే. దీనిని శ్రీ వైఖానస విద్యానిలయము వారినుండి సంపాదించి శ్రీ వైఖానస పత్రికాధిపతులు నాచేరఁ బాపి నన్నాంధ్రులకు తెలుగువాఖ్యం రచించమని ప్రోత్సహించినందున వారి యనుమతిఁ దాటజాలక యథాశక్తిగాని నా శక్తికొలది రచించి యొసంగితిని.

దీనిని రచించునపుడు నాకు మిగుల తోడ్పాటొనరించి పరిష్కరించి యిచ్చిన బ్రహ్మశ్రీ, అనిమళ్ళ, వెంకటశాస్త్రులవారికిని, ఈ గ్రంథము ముద్రించి ప్రచురించిన శ్రీమాన్, బాలకలానిధి, టి. శేషాచార్యులవారికిని నే నెంతయు కృతజ్ఞుడను.

ఇందేదేని లోపములుండిన పండితులు నాకుఁ దెలిపినచో ద్వితీయ ముద్రణమున సవరించుకొనువాఁడ. పండితవర్యు లిందలి తప్పులనుఁ గాక యొప్పులనుఁ గైకొని సంతసించి నన్నుఁ బ్రోత్సహింతురు గాత యని ప్రార్థించుచున్నాడను.

ఇట్లు విధేయుఁడు.

వానెపల్లి, కృష్ణమాచార్యులు. యానాం.

శ్రీరస్తు.

శ్రీ రామచంద్రాయ నమః.

శ్రీకృష్ణార్యాష్టోత్తర శతకమ్.

శ్లో. లక్ష్మీరహస్యలీలా కూలంకష మానసం పరం తేజః
కిఞ్చన సమానరహితం రఞ్జయదాస్తే సతాం మనోమహితమ్

గీ. శ్రీరహస్యపు లీలా వి । శేషహృదయు
డనుపమానుండు తేజోమ । యస్వరూపు
డైన కృష్ణుండు సద్హృద । యమును రంజ
నమ్ము సేయుచు నుండె శు । భమ్ము లిడుచు.

తా. లక్ష్మీదేవియొక్క రహస్యమైన శృంగారచేష్టలకుఁ బ్రవేశస్థా నైన మనస్సు గలిగినట్టియు, అనుపమానుఁడైనట్టియు, పరమ తేజస్స్వరూపుఁడైన శ్రీకృష్ణపరమాత్మ సజ్జనులయొక్క పూజ్యమైన మనస్సును రంజింపఁ జేయుచున్నాఁడు.

శ్లో. గోపీకుచతలలోలా వాపీ కరుణారసస్య కాపికలా
పాపీయసామసులభా సా పీతాంబర విలాసినీ పాతు. ౧

క. గోపీకుచలోల దయా
వాపియుఁ బాపులకు నసుల । భంబునునగు దా
నా పీతాంబరు నొకకల
గాపాడును మమ్ము నెల్ల । కాలము దయచే. ౨

తా. గోపికా కుచస్థలములయం దాసక్తికలదియు కరుణారసమున కు దిగుడు బావియైనదియు, పాపాత్ములకు లభించనిదియు, పీతాంబరమను

ప్రకాశించుచున్నదియు, వాచామగోచరమైన విష్ణుతేజస్సు మమ్ము రక్షించుచుగాక.

శ్లో॥ మునిజనమథన వికర ధ్యాతం మమకులదైవతం త్రయీశిరః ఖ్యాతం
రమయతిమామక చేతః క్లమశమనం సంసృతే స్సదా చేతః॥ 3

సీ. మునివరధ్యాన వేదాంత♦ములను ఖ్యాతు
డిచట భవపీడలనుఁ బా జ♦ యింపువాఁడు
నాకుఁగులదైవమైన కృ♦ ష్ణప్రభుండు
సంతసింపగఁ జేయు నా ♦ స్వాంతమెపుడు. 3

తా॥ యోగీశ్వరులచే ధ్యానింపఁబడునదియు, వేదాంతములచే ప్రకటింపఁబడినట్టియు, సీలోకమునందెల్లప్పుడు సంసారాయాసమును శాంతింపఁ జేయునట్టిదియు, నాకులదైవమునైన శ్రీకృష్ణపరమాత్మ నా మనస్సును సంతోషింపఁ జేయుచున్నది.

శ్లో॥ యదుకుల సుకృత వివర్తః కరహతి రభసో త్పత త్తృణావర్తః
పార్థావనప్రవృత్తః స్వార్థాకలనే మమాస్తు సద్వృత్తః॥ ౪

సీ. యాదవాన్వయ సుకృత భా♦గ్యోదయుండు
చేతృణావర్తు బడగ నే♦సీన విభుండు
పార్థ సంరక్షణమునందు ♦ వరలు వాడు
నాకు హితకార్య సంరక్ష♦ణమున వరలు. ౪

తా॥ యాదవాన్వయపుణ్యపరిపాక స్వరూపుఁడైనట్టియు, చేతులఁ గొట్టబడి శీఘ్రముగ పడిపోవుచున్న తృణావర్తుఁడు గలవాడును, అర్జున సంరక్షణమునకై ప్రవర్తించినవాడు నైన శ్రీకృష్ణదేవుడు వారియొక్క సర్వ కార్యములను సంరక్షించుటయందు సంచరించు వాడగుగాక.

శ్లో॥ యదుకులభాగ్యం కించి న్మృదువాపి పదావిదారిత యచ్ఛకటం
మధురాస దంపరేషాం మమదారైశ్వర్య కల్పనే దయతాం॥ ౫

సీ. యదుకుల భాగ్యము కించి
న్మృదుపద హతి శకట దాన♦వేంద్రమదములణఁ

సుదురా నమందు కృష్ణుడు
మదుదార్త్రైశ్వర్య దాయి • మహి నగుగాక.

తా. యదుమహారాజ వంశమునకు మహా భాగ్య స్వరూపుడై నట్టియు, కొంచెము మృదువైన పాదముచే శకటమును కూలవన్నినట్టియు శత్రువులకు పట్టుబడనివాడైనట్టియు శ్రీకృష్ణుడు నా కధికైశ్వర్యములను గలిగించుటయందు దయగలవాడగుగాక.

శ్లో. అసురకుల ధూమకేతు ర్వసుదేవకుల స్ఫురన్మణీ కేతుః
వసతు హృది మామకే తుశ్వసనాశన సంహతి ద్విషత్కేతుః ॥

క. అ[illegible]కుల ధూమకేతువు
వసు[illegible]వాన్వయ మణిప్ర • భా కేతువు డా
వసియించు నామనంబున
శ్వసనాశన సంహతి ద్వి • షత్కేతు వాగీ.

తా. రాక్షసకులమునకు ధూమకేతువును, వసుదేవవంశమునకు, ప్రకాశించుచున్న రత్నధ్వజము వంటివాడును, సర్పములకు విరోధియైన గరుత్మంతుడు ధ్వజముగా గలవాడు నగు శ్రీకృష్ణుడు నా హృదయమున వసించుగాక.

శ్లో. యమునాకూల విహారీ సమునావధినాకవాసి నిస్నిగ్ధః
అమునాఞ్జలి నాముదితః కిమునాకలయే న్మమేప్సితం శార్ఙీ ॥

క. యమునాతట చారియు సం
యములకు నప్సరల కధిక • మైయొప్పదు నే
స్తము గలవా డీమంజలి
సముదితుడై శార్ఙి నాకొ • సంగదె కోర్కుల్.

తా. యమునాతీర విహారియు మునులయందును నప్సరలైన గోపికలయందును స్నేహము కలవాడైన శార్ఙధరుడీ నమస్కారమునకు సంతసించి నాకోర్కులు దీర్చుగాక.

శ్లో. కంసధ్వంస ప్రథితం సంసరణోద్యత్క మాతహార ఫణితాం
వంశరవ నిత్యరసికం తం శరణం ప్రభావనం వందే.

శ్రీకృష్ణాష్టోత్తర శతకము.

క. కంస ధ్వంసన నిపుణుడు
సంసృతి భయహారుడు భక్తజనులకు వంశీ
శంసన రవ రసికుడును యగు
హంసము శరదిందు ముఖున కంజలి జేతున్. ౯

తా. కంసాసుర సంహారంబుచే బ్రసిద్ధినందినవాడును, భజనసేయువారలకు జనన మరణాది రాహిత్యపదము నిచ్చువాడును, వేణునాద రసికుడును, శరచ్చంద్ర నిభాననుండును నగు శ్రీకృష్ణదేవునకు నమస్కరించుచున్నాను.

శ్లో. మంగళదాయి యశోదోత్సంగాభరణం శ్రియాధృతానంగం
శృంగారైక విలోలం గంగా ప్రభవాంఘ్రి పద్మమవలంబే. ౯

క. మంగళదాయి యశోదో
త్సంగాభరణంబు జితమదన సౌందర్యున్
శృంగారైక విలోలుం
గంగా ప్రభవాంఘ్రి కమలు గాంక్షింతు మదిన్. ౯

తా. భక్తజనులకు మంగళములనొసంగువాడును, యశోదాదేవి తొడలయందలంకారమైన వాడును, రూపసంపత్తిచే మన్మథుని జయించినవాడును, శృంగారరసమందు ముఖ్యప్రియుడైనట్టివాడును, గంగాజన్మస్థానమైన పాదపద్మములు గలవాడునైన శ్రీకృష్ణదేవుని ధ్యానించుచున్నాను.

శ్లో. కలుషాపహారి నామా తులసీదామా విభేదినిజ ధామా
నిగమాంతేరిత భూమా సుగమాభక్త్యాకలాద్విషాం భీమా. ౧౦

క. కలుషాపహారి నామా
తులసీదామాభిరామ దుర్గమధామా
యల నిగమాంతేరిత భూ
మ లసద్భక్తి సుసుగమవిమత హృద్భీమా. ౧౦

శ్రీకృష్ణాష్టోత్తర శతకము.

తా. పాపముల నశింపజేయు నామముగలవాడును తులసీ మాలికలు ధరించినవాడును శత్రువుల కభేద్యమైన నివాసస్థానము గలవాడును వేదాంతములచేత బోధింపబడిన మహిమలు గలవాడును భక్తిచే సులభుడైనవాడును శత్రువులకు భయంకరమైన తేజస్సు గల్గిన వాడును నైన శ్రీకృష్ణుడు నన్ను రక్షించుగాక.

శ్లో. బాధిత పూతన మమరా౽ రాధిత మాభీరసద్మ సువిహారీ
బోధిత తత్వంమే స్తాత్ సాధిత భూభూమి శైశవం కిమపి. ౧౧

క. బాధిత పూతను డమరా
రాధితు డాభీర గృహవి ♦ హారుడు నరసం
బోధిత తత్వుడు శైశవ
సాధిత భూతలుడు మాన ♦ సంబున నుండున్. ౧౧

తా. పూతనాజీవిత హరుండును యింద్రాది దేవతలచేఁ పూజింపబడిన వాడును గోపికాగృహములయందు విహరించిన వాడును అర్జునునకు తత్వశాస్త్రమును బోధించినవాడును అధికమైన బాల్యమునందే సకల భువనములను వశపరచుకొనిన వాడునునైన శ్రీకృష్ణుడు నాహృదయమున నుండుగాక.

శ్లో. విహిత తృణావర్త మదం సురతసుఖప్రీత వల్లభ ప్రమదం
అపరిమిత మహిమ బాల్యం స్ఫురతుపురోమే కృతాఘ శైథిల్యం

గీ. మహి తృణావర్త దైత్యేంద్ర ♦ మదవిదారి
భార్యలను తృప్తినొందించి ♦ వరలువాఁడు
బాల్యమున గొప్పమహిమచే ♦ బ్రబలువాడు
నఘవిదారుఁడు నాముందు ♦ నలరు గాక. ౧౨

తా. తృణావర్తుని మదము నడంచిన వాడును సురతసుఖముచేత సంరక్షింపబడిన బహుభార్యలు గలవాడును బాల్యమునందే యపరిమితమైన మహిమ గలవాడును అఘాసుర సంహారుడు నైన శ్రీకృష్ణుడు నా యెదుట నుండుగాక.

శ్లో. జారః పాండుసుతానాం జారః కశ్చిత్ప్రోద్యతాం ఘోషే
తారాధరాభితానా స్తారావల్లభ విభాసనో భాతి. ౧౩

క. జారుండు పాండుసుతులకు
జారుండగు ఘోషమందు ♦ జలజాక్షులకున్
ధారాధరాభి రాముడు
తారాధిపవదను డమల ♦ తం బెజరిలున్. ౧౩

తా. పాండవులకు చారుండును గొల్లపల్లెయందు గోపికలకు జారుండును నక్షత్రనాథుడైన చంద్రునివంటి ముఖము గలవాడు నైన శ్రీకృష్ణుడు ప్రకాశించు చున్నాడు.

శ్లో. ఖండిత మచలోద్ధరణే ఖండిత వృత్రారి గర్వసర్వస్వం
ఆఖండల గృహదాకృతి మఖండ లావణ్య మర్భకం కలయే.

క. పండితు నచలోద్ధరణము
ఖండిత వృత్రారి సర్వ ♦ గర్వుని విమలా
ఖండలమణి సమవర్ణు న
ఖండల సత్సుందరుం ద ♦ గన్ శిశుం గొలుతు. ౧౪

తా. గోవర్ధనోద్ధారణ పండితుండును దేవేంద్రసర్వగర్వాప హారుండును యింద్రనీల మాణిక్య ములవంటి శరీర కాంతి గలవాడును అఖండసౌందర్యము గలవాడును బాలుండు నైన శ్రీకృష్ణదేవుని స్తోత్రము చేయుచున్నాను.

ఇచట పండితు నచలోద్ధరణము, అనుచోట అచలోద్ధరణమునను పండితుని యని ద్వితీయార్థమును చెప్పదగినది. యిందుకు లక్ష్యము సప్తమ్యర్థ తృతీయము, ఆశి స్సూత్రము ఇతరత్రచ ద్వితీయాత స్స్యాః ప్రథమాంత పదానాం స్యాత్ ” అని యున్నది. మరియు వృత్రాంతకుని అచలోద్ధరణమున్, అనిద్వితీయమైన షష్ఠ్యర్థమునుగూడ బోధించుచున్నది. ఇందుకును లక్ష్య మీసూత్రమే.

శ్లో. మురళీవాదనకేళీ మురసాధారిత సుగంధి వనమాలాం.
మురముఖనాశన శీలా మురరీ కుర్వేకలాం జగత్పాలాం

క. మురళీ వాదనశీలుని
ఉరమున వనమాలతోడ ♦ నొప్పెడు దానిన్
మురముఖ నాశన శీలుని
సరస జగత్పాల కృష్ణు ♦ సత్కృతి గొల్తున్. ౧౦

తా. వేణునాదమందు ప్రియమైనట్టియు, వక్షస్థల మందు ప్రకాశించుచున్న వనమాలికలు ధరించునట్టియు, మురాసుర ముఖముల లీలా మాత్రముచే ఖండించినట్టియు జగత్పరిపాలనము చేయునట్టి శ్రీకృష్ణకళను ధ్యానించుచున్నాను.

శ్లో. అఖిల జగదేకకందానందానందం స్వభక్తముని బృందం
ఛందో ఘోషితచరితం వందేహం నౌమి తేజసాం సతతం. ౧౧

క. కందము లోకమ్ముల కా
నందానందుని స్వభక్త ♦ వరమునిబృందున్
ఛందోఘోషితు తేజ
స్సందోహు నిరంతరంబు ♦ సాగిలి గొల్తున్.

తా. సకలలోకములకు మూలకందమైన వాడును నందు నానందింప చేయువాడును మునీంద్రులు తనకు భక్తులుగాగలవాడును వేదములచే వెల్లడింపబడిన చరిత్రములు గలవాడును తేజోరాశియు నైన శ్రీకృష్ణుని గూర్చి నిరంతరము నమస్కరించుచున్నాను.

శ్లో. వ్రజ కామినీ స్తనేషు వ్రణభూషణ కారికించన జ్యోతిః
వ్రజమానస సుఖహేతో ర్భజమానానాం తదేవ హరతి సుఖం.

క. వ్రజ కామినీ కుచంబుల
నిజవ్రణములు భూషములుగ ♦ నిలిపిన జ్యోతిన్
వ్రజమానస సుఖ హేతుని
భజమానుల దుఃఖహారి ♦ భజియింతు మదిన్. ౧౨

శ్రీకృష్ణార్యాష్టోత్తర శతకము.

తా. గోపికా స్తనముల నంటబడిన కుంకుమముగలదియు గోపాలుర మనస్సునకు సుఖమును గల్పించునది యైన శ్రీకృష్ణ తేజస్సు భజించువారల శోకమును హరించుచున్నది.

శ్లో. కల్యాణం దిశతు సదా వల్యామోదే సు జాగ్రతీ హాసదా
కామిత కల్పకవల్లీ సామిత ఫలదాయదోః కులే జాతా. ౧౫

తే. గీ. ఇట లతాసుగంధ • మై కోరునది కామి
తార్థ కల్పవల్లి • యమిత ఫలద
యదుకులోద్భవంబు • నగు కృష్ణకళ యుంగ
శమ్ము నిచ్చుసంత • తమ్ము మాకు. ౧౫

తా. ఈభూలోకమునం దెల్లప్పుడు లతామోదముల నామోదించునదియు యదువంశోద్భవ మైనట్టియు కోరికలకు కల్పలత వంటిదియు నమిత ఫలదాయక మైనదియు నైన యా శ్రీకృష్ణదేవుని కళ శుభంబొసంగు గాక.

శ్లో. యామి యశోదాపాకం శరణం యదువంశ సుకృతపరిపాకమ్
హాతకురునాథానీకం నిజజని సౌభాగ్య హృద్యదవనీకం.

క. శరణంబందు యశోదా
వరసుతు యదువంశ సుకృత • పరిపాకుని యా
కురునాథ సైన్యవిజయుని
ధరవదన జన్మమున నృపుల • దనిపిన వానిన్. ౧౬

తా. యదువంశ పుణ్యములకు పరిపాకమైనట్టియు కౌరవ సైన్యమును నురుమాడినవాడును తనజన్మముచేతనైన సౌభాగ్యముచేత సానందించియున్న భూములు గలవాడును అయిన యశోదానందనుని శరణు పొందుచున్నాను.

ఇందు మొదటిశ్లోకములోని పాకశబ్దము 'పోతః పాకోర్భకో డింభః పృథుకః శ్శాబకః శ్శిశుః.' అని యమరములో శిశువునకు పర్యాయపదమై యున్నది.

(శ్రీ) [illegible]

శ్లో. [illegible] [illegible] ర్వృత్యాకూ [illegible]
సత్యాకుల మనసామే గవ్యాప్నవతో హరిం కుతో [illegible]

క. సత్యాపాక్యుడు సురలకు
సత్యామోదప్రదాయి ♦ సత భక్తులకున్
సత్యాకుల హృదయంబున
గవ్యాప్నవతుండు హరికి ♦ గాన సుఖింతున్.

తా. దేవతల కసాధ్యుండును భజించువారలకు నూతనానందము నొసంగువాడును అయిన విష్ణుదేవుని ధైర్యముగల చిత్తముచేత భూమి యందు శరణుబొందినవాడనైన నాకు నసౌఖ్యమెట్లుగల్గును!

శ్లో. దృపదాత్మజావల గ్నే విపదాం హర్తా పటావలిం జనయన్
ఆశ్చర్య తంతువాయః కశ్చిత పాయాత్సుభక్తి మత్స్యాయుః

గీ. ద్రౌపదికి మొలగలుగు నా ♦ ర్తతను దీర్ప
చీరలను జనియింప జే ♦ సిన మహాద్భు
తంపు వస్త్ర వినిర్మాత ♦ తనను భక్త
జనులకును బంధుగుండౌచు ♦ దనరుగాక.

తా. ద్రౌపదియొక్క నడుమునందు వస్త్రములు జనింపజేయుచు నాపదను హరించినవాడును ఆశ్చర్య వస్త్ర నిర్మాతయు నగు శ్రీకృష్ణుడు భక్తజనుల కాత్మబంధువుం డగుచు రక్షించుగాక.

శ్లో. ఉత్తానితభుజదండే తత్తాదృశ మేదినీధరచ్ఛత్రం
కలయన్ కశ్చి ద్బాలస్తాపం రున్ధ్యాన్న కిం సగోపాలః.

క. ఎత్తిన భుజదండముపై
తత్తాదృశమైన పర్వ ♦ తమ్ముఛత్రముగా
నెత్తిన గోపాలార్భకు
డిత్తరి తాపము హరింప ♦ నే లేడ గనన్.

తా. ఎత్తబడిన భుజదండమందు అలాటి గోవర్ధన పర్వత ఛత్ర

[illegible] ధరించుచున్నవాడైన గోపాలబాలుడు తాపత్రయములను [illegible] వారించుగాక!

శ్లో. అంకేమాతుర్బాలః పంకేరుహదృక్కుచేయువా ఘోషే
ప్రాక్తన పురుషస్సయతి స్వాన్తే యుగపత్సముల్లసం జయతి. ౨౩

గీ. తల్లి తొడమీద బాలుడై ♦ గొల్లపల్లె
స్త్రీల కుచముల తరుణుడై ♦ చేరి యతుల
మతిని ప్రాక్తన పురుషుడై ♦ యతిశయిల్లె
నొక్కమాఱుగ శ్రీకృష్ణు ♦ డుర్వియెల్ల. ౨౩

తా. తల్లితొడయందు బాలుడుగను గొల్లపల్లెయందెల్ల కాంతల కుచములయందును యౌవనపురుషుడుగను యతి హృదయములయందు పురాణపురుషుడుగ నొక్కమాఱు శ్రీకృష్ణుడు ప్రకాశించుచుండెను.

శ్లో. అర్జునరథేవిచిత్రః కశ్చన యంతా దురాశయనియంతా
బిభ్రాణశ్చిన్ముద్రా మభ్రాభ స్తత్త్వ మర్థ ముపదిశతి. ౨౪

గీ. అర్జును రథంబుపై నొక ♦ యంత యగుచు
దుష్టశిక్షకుడౌచు చి ♦ న్ముద్ర బూని
పార్థునకు తత్త్వమెఱుగంగ ♦ బలుకుచుండె
నంబుదశ్యాములుండు రా ♦ మానుజుండు. ౨౪

తా. అర్జును రథంబునం దొక విచిత్రసారథియై, దుష్టులకు శిక్షకుడగుచు హస్తమునందు చిన్ముద్ర ధరించి మేఘవర్ణుడైన శ్రీకృష్ణుడు పార్థునకు తత్త్వోపదేశము సేయుచుండెను.

శ్లో. పాతిత మాలశ్యామః పాతితయమళార్జున స్వదాసమ్యాం
దామోదరస్స్వభావా దామోదరస స్సదా భవేన్నకిమ్.

గీ. అర్జునాగద్వయము గూల్చి ♦ నట్టివాడు
బ్రోచుదాపింఛ నీలవ ♦ ర్ణుండు నన్ను
పరగ దామోదరుడు స్వభా ♦ వంబు వలన
గాక దామోదర సముదా ♦ గల్గువాడు. ౨౫

తా. రెండు మద్దిచెట్లను కూలగొట్టినవాడును [illegible] వలె నల్లనైన శ్రీకృష్ణుడు తన భక్తుడనైన నన్ను రక్షించు [illegible] స్వభావము వలన పుష్పమాలా ధరుడైన శ్రీకృష్ణు, డెల్లప్పుడు [illegible] రసముగలవాడు కాడా?

శ్లో. అటీకతే మనసిమే పాటీరం కోపి పంకమాదాయ
చేటీతనూం శుశోభా పేటీకృతవాన్ తుణా దృజాక్ష్యత్య॥

క. పాటీర పంకముంగొని
చేటీతను వక్రతలను ♦ జెరచి శుశోభా
పేటిక చేసిన కృష్ణుడు
పాటిగ నాహృదయమందు ♦ వసియించు నొగిన్.

తా. మంచిగంధమును గ్రహించి త్రివక్రాశరీరమును వంకరలు తీర్చి సౌందర్య నిధినిగా జేసిన శ్రీకృష్ణుడు నా మనస్సున సంచరించు చున్నాడు.

శ్లో. అస్తోక స్తోక మహం వందే నందస్య సద్మవా స్తవ్యాం
శస్త్రీకృత వత్పిశితా శస్త్రీ హాగనేపరంస్వర సనాగ్రం॥

గీ. పూతనా ప్రాణములుదీయ ♦ బూని నాల్క
చిగురు శస్త్రము జేసిన ♦ చిన్నవాడు
నందగృహవర్తియైనగో ♦ వింద మూర్తి
బాలకృష్ణున కొనరింతు ♦ వందనములు.

తా. నందుని గృహమునందున్న వాడును పూతనా హారణము[illegible] దు తననాలుక చిగురును శస్త్రముగ జేసిన వాడును అయిన ఘనుడైన బాలకృష్ణునిగూర్చి నేను సమస్కరించెదను.

శ్లో. స్వాలాయాదాయిచ దుశ్శీలాయ పురాస్వయం పరాభూతిం
సమితౌ యేన సశరణీకృత ఇహాకుర్యాన్నకిం పరాంభూతిం॥

గీ. దుస్స్వభావు మరది ♦ నొల్లి యుద్ధంబున
పరిభవించి నట్టి ♦ పద్మనేత్రు

డిపుడు శరణుబొందియేను బ్రార్థింప నై
శ్వర్యమేల నా కొసంగ కుండు. ౨౮

తా. పూర్వమునందే కృష్ణునిచేత యుద్ధమునందు దుశ్శీలుడైన బావమరదికొఱకు పరాభవమీయబడినదో ఆకృష్ణుడిప్పుడు శరణుపొందబడినవాడై యుత్కృష్టమైన యైశ్వర్యమేలయొసంగడు. అని యర్థము ఇందువలన దుష్టశిక్షణ శిష్ట రక్షణములు సూచింపబడుచున్నవి. ౨౮

శ్లో. ముచికుంద దృక్స్ఫులింగైః ప్లోషితయవనం సుతేజసాంభవనం
ముచికుందం నందసుతం వందే ప్రభుమద్వితీయవర్ణమహం. ౨౯

గీ. అధిక తేజోరాశియు యవనుని ముచికుందు
కంటిమంటచేత గాల జేసి
నట్టినంద తనయు నా ముకుంద ప్రభు
మనసుదీర నే నమస్కరింతు. ౨౯

తా. ముచికుందు నేత్రాగ్ని కణములచేత దహింపఁ జేయబడిన కాల యవనుడు గలవాడును. తేజోరాశియు ద్వితీయాక్షర రహితమైన ముచికుంద శబ్ద (అనగా ముకుంద) వాచ్యుడును. నందసుతుడునైన శ్రీకృష్ణప్రభువును గూర్చి నేను నమస్కరించుచున్నాను.

శ్లో. కరపిహితమదనగేహం స్మరశరసంపాతజాతిసంమోహం
యువతికదంబేనభజే యాచితవసనం కదంబమారూఢం. 30

గీ. చేత గప్పబడిన స్త్రీరూపములుగల్గి
ప్రసవబాణమోహ వతులునైన
యబ్జముఖులచేత యాచితవసనుగ
దంబశాఖ రూఢు దగ భజింతు. 30

తా. హస్తములచే గప్పబడిన మదన సదనంబులు గల్గునట్టిగను, మన్మథబాణ పతనంబున జనించిన మోహము గల్గునట్టియును. యౌవనవతులైన గోపికాసమూహముచే యాచింపబడిన చీరలుగలవాడును, కదంబ వృక్షారూఢుడునైన శ్రీకృష్ణదేవుని భజించెదను.

ఇందు మొదటిరెండును విధేయ విశేషణములు.

శ్లో. కంచిన్నామి నరేంద్రం సంచితకరుణం వినౌషధంమంత్రం
కాళిందీహ్రదమయుతేః కాళీయాహ్వోర్గరంతు మదలేపం, 31

క. కాళిందీ హ్రదమున గల
కాళీయుని గర్వమడపగా నౌషధముల్
మేలగు మంత్రము లేని మ
హాలీలా వైద్యుడైనహరినింగొలుతున్. 31

తా. కాళిందీ నదియందుగల కాళీయుడను సర్పరాజుయొక్క గర్వ మడంచుటకు మంత్రౌషధములు లేకయే విషవైద్యుడును కరుణారసము గలవాడు నైన శ్రీకృష్ణదేవుని గూర్చి నమస్కరించుచున్నాను,

శ్లో. సాందీపనే ర్విచిత్రం సచ్ఛాత్రం కలయే మనోజ సచ్ఛాత్రం
మృతసుతజీవన విధినా కల్పిత గురుదక్షిణం క్షణేన. 32

గీ. అవని సాందీపునికి చిత్రమైన శిష్యు
డంగజాతుండు పుత్రుడైయలరువాడు
క్షణములో గురు దక్షిణగా కుమారు
బ్రతుకజేసిన నందగోపాలు గొలుతు. 32

తా. సాందీప మహర్షికి విచిత్రమైన శిష్యుడును మన్మథుడే పుత్రుడుగా గలవాడును. క్షణములో మృతుడైన సుతుని జీవింపజేయుట చేత కల్పింపబడిన గురుదక్షిణ గలవాడు, (అనగా మృతుడైన గురుపుత్రుని బ్రతికించి గురుదక్షిణగా నొసంగినవాడు) నైన శ్రీకృష్ణుని భావించుచున్నాను.

శ్లో. యః పార్థసారథిస్సన్ కురుతేస్మాఽపార్థసారథీన్ రథినః
సమరే సర్వాన్ విమతాన్ సమమాభీష్టం కరోతుసమమనిశమ్

గీ. పార్థసారథియై శత్రువరులనెల్ల
యుద్ధమున బహుపార్థ శూరాన్యుల నొనర్చి

నట్టిగోపాలకృష్ణుండు ♦ ననుదినంబు
నా యభీష్టంబు ఫలియింప ♦ జేయుగాత.

తా. ఏకృష్ణు డర్జునునకు సారథియగుచు యుద్ధమునందు శత్రురాజులైన సర్వరథికులను పురుషార్థ సారథిసహితులను జేసెనో ఆ కృష్ణదేవు డెల్లప్పుడు నా యభీష్టమును సమముగ ఫలింపజేయుగాక.

శ్లో. కామీకాకశ్చనచేతో గామీ మేరోచతే స్మరాకారః
ఆపీనకఠిన గోపీ స్తన శాణోల్లీఢనఖరకురువిందః. 37

గీ. పీవరాత్యంత కఠిన గో ♦ పీ స్తనముల
సానబట్టగ కురువింద ♦ సానయైన
కామ సౌందర్యుడగు నెక్క ♦ కాముకుండు
చెలగి నాచిత్తమున బ్రకా ♦ శించు చుండె. 38

తా. మిక్కిలి బలిసియున్నట్టియు కఠినములైనట్టియు గోపికా స్తనములను సానబట్టుటయందు తీక్ష్ణమైన కురువిందసానయైన వాడును మన్మథాకారుడునైన యొకానొక కాముకుడు నాచిత్తమునందు బ్రకాశించుచున్నాడు.

శ్లో. శిశుపాలం యోన్యవధీత్ పశుపాలం తంసమాశ్రయే సతతం
పశుపాలా స్సంతుపరేక్షితిపాలా వా నతైర్నమావాప్యమ్. 39

క. శిశుపాల హర్త నతిచే
వశుడగు శ్రీకృష్ణుగొలుతు ♦ వైరినరేంద్రుల్
పశుపాలకు లౌదురు గా
కశుభప్రదమైన కృష్ణ ♦ కరుణామయతన్. 39

తా. శిశుపాలు నెవ్వడువధించెనో నానమస్కారములచే లభ్యుడైన యా శ్రీకృష్ణప్రభువు నాశ్రయించుచున్నాను గావున శత్రువులైన రాజులందరు పశుపాలు రగుదురు గాక.

శ్లో. దగ్ధతయానిస్సారం చైద్యతరుం యస్యనిందయాశిఖయా
లఘుచక్ర చక్రవర్తి చిచ్ఛేదసదా సదాసమవ్యాన్మామ్. 3౬

గీ. నిందయను నగ్నిచే గాలి సీరసించి
నట్టి శిశుపాల తరుహారి యఖిలవిమత
చక్రసంహారి యగు నిజచక్రధారి
దయనురక్షించు నన్ను నాదాసతతిని. 3౬

తా. శ్రీకృష్ణదేవునియొక్క నిందయను నగ్నిశిఖచే కాలిపోవుట చేత సారములేని శిశుపాలుడను తరువును ఛేదించెనో ఆశత్రుచక్రమును హరించిన వాడును చక్రధారియు నగు శ్రీకృష్ణుడు నన్ను నాదాసవర్గము తో నెల్లప్పుడును రక్షించుగాక.

శ్లో. దుర్వచనం శంసంతం మాతుల మపియోన్రుతిం నృశంస న్తం
కంసంజఘాన దేవం కంసుపశ్యా మతం వినాశరణమ్.

అన్రుతదుర్వచనమ్ములు నాడువాని
క్రూరుడగు మామ గంసునిజీరినట్టి
కృష్ణ దేవునికన్న దిక్కెవ్వ రెవని
రక్షకుని గాగజూచి ప్రార్థనము జేతు. 3౭

తా. అసత్యములైన దుర్భాషల నాడుచున్నట్టియు క్రూరుడైన ట్టియు, మేనమామయైనట్టియు, కంసు నే కృష్ణుడువధించెనో ఆకృష్ణుని తరదేవు నెవ్వని శరణుబొందుదును.

శ్లో. కేశవ నారాయణ మామవమాంధన సంతతంచ గోవిందం
విష్ణోమధుసూదనభోః త్రివిక్రమా దేహి వామన జ్ఞానమ్. 3౮

గీ. కేశవాపోనివాస లక్ష్మీశనన్ను
బ్రోవు మాధవ గోవింద దేవ విష్ణు
మధు నిషూదన త్రైవిక్రమ స్వరూప
జ్ఞానమొసగుము వామనసంతతంబు. 3౮

తా. కేశవ, నారాయణ, మాధవ, గోవింద, విష్ణు, మధుసూదన,

శ్రీవిక్రమ, నాను, నన్నురక్షించుము. నాకెల్లప్పుడుజ్ఞానమును దయ చేయుము.

శ్లో. శ్రీధర హృషీక నాథశ్రియమమితాం పద్మనాభవర్ధయమే
దామోదర దేహిముదం త్వామేనాహం గతిం పరాంమన్యే.

గీ. శ్రీధర హృషీకనాథ నీరజనాభ
సంపదభివృద్ధి నాకు నొసంగుమీవు
మోదము నొసంగు గావు దామోదరేశ
నీవు నాగతియని నమ్మినిలచి యుంటి. 3౯

తా. శ్రీధర, హృషీకేశ, పద్మనాభ, దామోదరా, నాకధికమైన సంపదభివృద్ధిసేయుము. సంతోషమును గలుగజేయుము, నేను నిన్నే పరమగతిగ నమ్మినాడను.

శ్లో. వసుదేవ దారగర్భే వసన్ స వసుదేవ సంచయైస్తుతః
వసుధాధర నారణార్థే వసుధాకర శేఖరాదిభి రవతు. ౪౦

గీ. భూధరము నూరంగ శంకరముఖ్య దేవ
తాగణంబులచేత స్తోత్రంబు విమల
దేవకీగర్భమున వినుతింప బడన
కృష్ణదేవుండు మమ్ము రక్షించుగాత. ౪౦

తా. దేవకీ గర్భమునందుండి భూభారహరణార్థమై శంకరాది దేవతాగణాబులచే స్తుతింపబడిన శ్రీకృష్ణదేవుడు మమ్ము రక్షించుగాక.

శ్లో. దేవక్యా ఇవగర్భాద్దేవః ప్రాదుర్భవన్ సభవముఖైః
సేవిత జన్మా భూమా భూమా వన్యాసముల్ల సంజయతి. ౪౧

గీ. దేవకీగర్భమున నుండి దేవునివలె
బొడమి భవముఖ సేవిత భూరిజన్మ
మహిమమును జయంబుగొని భాసమానుడైన
కృష్ణదేవుండు మమ్ము రక్షించుగాక ౪౧

తా. దేవకీగర్భమునుండి దేవునివలె ప్రాదుర్భవించి యాళ్వారాదులచే సేవింపబడిన జన్మమహాత్మ్యముగల్గి యీభూమియందు ప్రకాశించుచు జయముఁబొందిన శ్రీకృష్ణదేవుఁడు మమ్మురక్షించుఁగాక.

శ్లో. చక్రం కృంతతు దక్షిణాం చక్రం శంఖం గదాం చ బిభ్రాణః
ముష్టిం ధయన్స్వచాంమే స్తనంధయః కోపి యాదవో భవతు.

గీ. శంఖ చక్ర గదాధారి ♦ శత్రుచక్ర
భేది యదువంశభవుఁ డగు ♦ పిల్లవాఁడు
నాదు దుఃఖంబులకును వి ♦ నాశకుండు
నగుచు రక్షించు గాక న ♦ న్ననుదినంబు, ౫౧

తా. శంఖ చక్ర గదాధారియై శత్రుచక్రమును భేదించిన యదువంశ సంభూతుఁడైన బాలకృష్ణుఁడు నా దుఃఖములకు వినాశకుండగు గాక.

శ్లో. హైయ్యంగవీనచోరే దురితభృతాం తనూభృతాం దూరే
రుచిరే నందకిశోరే సుచిరం చేతో నివసతాం గౌరే. ౫౨

ఆ.వె. వెన్నదొంగ ఘోర ♦ వృజినాత్ములను దూరుఁ
డతిమనోహరుండు ♦ నధికధీరు
డైన నందసుతుని ♦ యందు నాచిత్తంబు
నిలచియుండు గాక ♦ నిత్యముగను, ౫౩

తా. నవనీతచోరుఁడును, పాపాత్ములైన జనులకుదూరుఁడును, మనోహరుండును, ధీరుండును నగు నందనందనునియందు నాచిత్తము చిరకాలము నుండుఁగాక.

శ్లో. విన్యస్తం యశోదయాంకే స్తన్యం దుగ్ధం పిబంతమపి ధన్యాం
దుగ్ధసహాసనోపాయం విచింతయంతం భజామి యమునాయాః

ఆ.వె. నందకాంత యంక ♦ మందుండి చనుబాలు
త్రాగుచున్న రీతి ♦ దగిలి దుష్ట
శకటుఁ జంపఁజేయ ♦ జింతించుచున్నయా
యమునాధనంబు కృష్ణు ♦ మదిఁ దలంతు. ౫౪

తా. యశోదాదేవిచేత తొడయందుంచుకొనబడిన వాడును, చనుబాలు త్రాగుచున్నవానివలె ధూర్జనహననోపాయము నాలోచించుచున్నవాడును, ధన్యుడును, యదువంశమునకు ధనమైన వాడును నైన గోపాలకృష్ణుని భజించుచున్నాను.

శ్లో. జానుచరో నందగృహే సానుచరో జయతి రౌహిణేయేన
మృతుభక్షితాం బనేతి సమాతే వక్త్రం ప్రదర్శయన్ లోకాన్. ౭౫

ఆ-వె. జానుచరుడు నంద ♦ సదనంబునను శిశు
సానుచరుడు మన్ను ♦ జాలతినెద
వనిన లేదటంచు ♦ జననికి ముఖమున
జగములెల్ల జూపు ♦ స్వామి గొలుతు. ౭౫

తా. నందునియింట మోకాళ్లతో ప్రాకుచున్న వాడును, బలరామునితో సహచరుడైనవాడును, మన్నుదినుచుంటివా యని యడిగిన తల్లికి లేదనిచెప్పుచు సకలలోకములను ముఖమునందు గనుపరచినవాడు నైన శ్రీకృష్ణుడు జయము పొందుచున్నాడు. ౭౫

శ్లో. మణికనక కింకిణీకః రమణీయః పుండరీక నఖధారీ
కరనళిన జానుచారీ శ్యామో యాస్తు కేశి సంహారీ. ౭౬

గీ. మొలమణిస్వర్ణ కింకిణుల్ ♦ గలుగువాడు
మెడను పులిగోరు పతకంబు ♦ నిడినవాడు
చేతులను కాళ్ళ ప్రాకెడు♦ చిన్నవాడు
శుభము లిడు మాకు కేశిని♦ షూదనుండు. ౭౬

తా. సువర్ణ రత్నమయములైన మువ్వలు మొలయందు గలవాడును, సుందరమైనవాడును, పులిగోరుపతకమునుధరించినవాడును, కరపద్మములచేతను జానువులచేతను చరించువాడును, కేశియను రాక్షసుని సంహరించినవాడు నైన శ్రీకృష్ణుడు మాకు శుభంబు లొసంగుగాక.

శ్లో. అంజలి విగళద్వ్రీహిం సంజన మధ్యేఫలై స్సుపూర్ణకరం
తన్వంతీం విక్రయిణీం ధిన్వన్ రత్నై ర్మమాస్తు సంపత్త్యై. ౭౭

గీ. దోయిటను ధాన్యమిడి తన♦దోయిటను జ
నమ్ము జూడగ నపుడు ఫ♦లమ్ములిడిన
యామెకును రత్నములనిచ్చి♦నట్టి కృష్ణు
డిపుడు మాకును సంపద♦నిచ్చుగాక. ౮౭

తా. దోయిటచే ధాన్యమునిచ్చుచున్నవాడై జనమధ్యమునందు దనదోయిట నిండుగ ఫలమ్ములొసంగిన యొక పండ్లమ్ముకొనుదానిని రత్నములచేత సంతోషపరచుచున్న శ్రీకృష్ణుడు మాకు సంపదనిచ్చుగాక.

అనగా శ్రీకృష్ణు డొక పండ్లమ్ముకొనుదానికి దోసెడు ధాన్యమిచ్చె నామె యాకృష్ణుని దోయిటనిండుగ పండ్లనిచ్చె. నదియా ప్రకారముధాన్యమునకే పండ్లన్నియు నమ్ముకొని యింటికిబోయి చూచుకొనువరకు శ్రీకృష్ణుని చేతితో నొసంగిన ధాన్యమువలననాదినంబున దొరికిన ధాన్యము రత్నములయ్యెనని భావము.

శ్లో. ఫలమూల్యం మణినికరం చందన మూల్యం తనూజబూకరణం
కలయ న్నానసశల్య చ్యవనం తనుయా న్మమాంజలేర్మూల్యం

గీ. ఫలములకు వెల మణులును♦ పరతియిడిన
చందనమునకు వెల మేని♦ సౌష్టవంబు
నిడిన కృష్ణుడు నా నమ♦స్కృతికి మూల్య
ముగ మదీయార్తి హరియించి♦ బ్రోచుగాత. ౮౮

తా. పండ్లకు మూల్యముగా రత్నముల నొసంగినవాడును, చందనమునకు వెలగా శరీర వక్రతలను దీర్చినవాడును నైన శ్రీకృష్ణుడు నాయంజలికి వెలగా నా మనస్తాపమును శమింపజేయు గాక.

శ్లో. దామోదరే కిశోరే సామోద మ్మే సదాలగతు శ్రీమే
శ్రీమేదురవపుషిరిపౌ క్ష్వే మే దురనాప వైభవే శుధియాం. ౮౯

గీ. బాలుడును వనమాలికా♦ భాసురుండు
సఖికి తేజుడు శత్రు భ♦యంకరుండు

నజ్ఞులొందని విభవము ♦ దలరు కృష్ణు
దగిలి నామది నిత్యము ♦ దనరు గాక. ౭౯

తా. వైజయంతీ వనమాలికా ధారుడును, అనేక శోభాలంకృతశరీరుడును, శత్రు భయంకరుడును, బుద్ధిహీనులకు పొందనలవిగాని వైభవయుక్తుండు నైన బాలకృష్ణునియం దెల్లప్పుడు నానందముతో నా మానసం బుండుగాక.

శ్లో. పరిమృశ నిరేకిమగ్రం కితవమమాపేషదేతి రాధికయా
ఉక్తో మృగయామి మనోమే లబ్ధ్వాస్యామీతి తాంబ్రువన్నవతు.

గీ. తడవెద వదేల నా పయో ♦ ధరము లనిన
రాధగని నామనంబిందు ♦ రాగ జూచి
దాని గొనిపోవ వెదకెద ♦ నే నటన్న
కృష్ణ దేవుండు మమ్ము ర ♦ క్షించు గాక. ౮౦

తా. నా యురోజంబులను దడవుచుంటివేల యని యడిగిన రాధతో నాచిత్తమును వెదకుచుంటిచే కొనిపోయెద నని జవాబు చెప్పిన శ్రీకృష్ణుడు నన్ను రక్షించుగాక.

శ్లో. పిదధాత్యంబర మఖిలం పయోధరోద్వేతి రాధయా గదితః
అంబరమేవా వృణుతే పయోధరం హంత పాతు సత్యోక్తః. ౮౧

గీ. అంబరం బంతయు బయోధ ♦ రంబు గప్పె
ననిన రాధనుగని యుప్పు ♦ డంబరంబె
గప్పెను పయోధరము సంచు ♦ గడగి పైట
లాగిన యదూద్భవుని నిత్య ♦ మమునఁ గొలుతు.

తా. అంబరమంతయు పయోధరము గప్పినదని రాధిక చెప్పగా నంబరమే పయోధరమును గప్పినదని చెప్పుచు పైటలాగిన శ్రీకృష్ణుడు మమ్ము రక్షించుగాక.

ఇచ్చట మొదట పయోధరమను నప్పుడు మేఘమనియు నంబరమనునప్పు డాకాశమనియు రాధాభిప్రాయము. పయోధరమనునప్పుడు స్తనమనియు అంబరమనునప్పుడు వస్త్రమనియు కృష్ణాభిప్రాయమునై యున్నది. మరియు నాకాశమంతయు మేఘముగప్పినదని చెప్పిన రాధనుజూచి నవ్వుచు నావాక్యములకుమారుగా నర్థముచేసి వస్త్రమే స్తనంబులను గప్పినదని చెప్పుచు కృష్ణు డంబులను లక్ష్యముజూపింప నామెపైట లాగెనని భావము.

శ్లో. మమసదనా ద్దధివదన స్సుగ్రీవోయం [illegible] పశ్యేతి
గోప్యాగదితాం జననీం హరిహా చేవదతి రామచరిత మియ్యం ॥౨

గీ. నాగృహమునుండి దధివక్త్ర ♦ నంబుగలిగి
వచ్చు సుగ్రీవు గనుమని ♦ బలుకు గోపి
కా వచోగోప్యముగ రామ ♦ కథను జెప్పు
నీమెయని తల్లితో జెప్పు ♦ కృష్ణు గొలుతు. ॥౨

తా. నాయింటనుండి దధిముఖుడై యీ సుగ్రీవుండు వచ్చుచున్నాడు చూడుమని గోపికచే చెల్పబడిన యశోదతో నీగోపిక రామాయణమును చెప్పుచున్నదని బలికిన శ్రీకృష్ణుడు మమ్ము రక్షించుగాక.

అనగా శ్రీకృష్ణు డొక గోపికయింట దూరి పెరుగుద్రాగి మూతి నిండుగ బూసికొని వచ్చుచుండగ నా గోపికచూచి యీమంచికంఠము గల శ్రీకృష్ణుడు నాయింటనుండి దధివదనుడై వచ్చుచున్నాడు చూడుమని తల్లితో చెప్ప దధిముఖుడు సుగ్రీవుడు వచ్చుచుండెనని రామాయణము బోధించుచున్నదని మార్పుచేసి చెప్పుచున్నాడు.

శ్లో. అకరోత్పూర్వం భగవన్ యదేవకృపయా చరాద్యమయినాథ
మమ వసుదేవాగారే నివసత్వం స్వేయంగోక సునుకృష్ణ ॥3

గీ. పూర్వమున భక్తవాత్సల్య ♦ మునను నహించి
నీవు వసుదేవు గృహమున ♦ జేపికనుగ

సంచరించితి వట్లు నా ♦ సదనమందు
సంచరింపుము కృష్ణనా ♦ త్సల్య మూని ॥౩

తా. ఓకృష్ణా! పూర్వమందు భక్తవత్సలత్వముచేతనను దేవుని గృహమునందు సంచరించినరీతి నిప్పుడు నాయం దనుగ్రహముచే నాగృహమునందు సంచరించుచుండుము.

శ్లో. గోకుల మవ్యాకులతాం వర్ధయనీత్వా ముదా యశోదాంక
మండయఖండయచాఘం పాలయ బాలాంశ్చపూతనా నాశ॥౮

గీ. వ్యాకులము నొంద కుండగ ♦ గోకులంబు
వృద్ధిచేసి యశోదాంక ♦ పీఠి నెక్కి
సంతసించుము పూతన ♦ జంపి బాల
కులను బ్రోవుము భక్తవ♦త్సలత కృష్ణ. ॥౮

తా. వ్యాకులమును బొందకుండగ గోకులమును వృద్ధిసేయుము సంతోషముచే యశోదాదేవి తొడ నలంకరించుము. పాపములను ఖండించుము. పూతనాసంహార మొనరించి బాలకులను పరిపాలించుము.

శ్లో. పయసాపి యాహి తృప్తిం కురుహతవిపదుద్గమం సదానందం
సంచారయానుకూలం గవాంగణం మే హరాస్య దౌర్గత్యం॥౫

గీ. పాలచే తృప్తినొందు మా ♦ పదల నణచి
సర్వదానంద మభివృద్ధి ♦ గలుపుమయ్య
గోగణము గాచుకొను మను♦కూలముగను
నిరయమును నాకు లేకుండ♦నరయు మయ్య. ॥౫

తా. పాలచే తృప్తినొందుము. ఆపదలు వృద్ధినొందకుండగ సదానందము గలుగజేయుము. గోగణము ననుకూలముగ సంచరింపజేయుము నాకు నరకము లేకుండఁ జేయుము.

శ్లో. అక్రూరం కలయన్నాం దర్శయతా దృక్స్వరూప మత్రజలే
జహి యమునాథ త్వరయాతంకసం మోచయ్యా పదాగ్బంధూ

గీ. నన్ను నక్రూరునిగ నెంచి ♦ నాటి నీవు
రూపమిపుడీ జలమ్మునం ♦ జూపుమయ్య
కంసుని వధించి బంధులం ♦ గావుమయ్య
యదుకులాధీశ కృష్ణ శ్రీ ♦ హరి ముకుంద. ౫౬

తా. నన్నక్రూరునిగ భావించుచు నిచ్చట జలంబులయం దట్టి స్వరూపమును జూపింపుము. హే యదునాథ! శీఘ్రముగఁ గంసుని సంహరింపుము. బంధుగుల నాపదలనుండి తొలగింపుము.

శ్లో. ఆకలయ ధర్మజశ్రియ మకుంఠితాం సర్వతోత్ర కురువిజయం
కామం జనయ సమృద్ధం స్వామిన్ విమతాన్ విభంజయాశువిభో

గీ. శాశ్వతంబగు ధర్మ సం ♦ జాతమైన
సంపదను వృద్ధిసేయు మి ♦ చ్చటను జయము
గలుగఁజేయుము మాకోరి ♦ కలను దీర్చు
వేగమున శత్రువులఁగొట్టి ♦ వెలయు కృష్ణ.

తా. ఓ శ్రీకృష్ణా! శాశ్వత ధర్మసంజాతమైన సంపదను వృద్ధిసేయుము. ఇచ్చట నంతను విజయముసేయుము. మాకోరికల నెరవేర్చుము. శీఘ్రముగ శత్రువులఁ గొట్టివేయుము.

ఇచ్చట కౌరవులను జయించి ధర్మరాజునకు పట్టాభిషేకము సేయుటను సూచించుచున్నది,

శ్లో. లక్ష్మీవల్లభ భగవన్ మయిభవ దీనే సుదామవత్కృపయా
కుబ్జావన్మమబుద్ధా వక్రాన్ విభో సదా బకవదఘే

గీ. దీను నను నాసుదాముని ♦ తెరగు గనుము
కుబ్జమెయి వక్రతలను బో ♦ గొట్టినట్లు
నా మనోవక్రతలఁ దీర్చి ♦ నాదు పాప
ములు బకాసురువలె జీరి ♦ బ్రోవుమయ్య. ౫౮

తా॥ లక్ష్మీ నాయకుడనైన యో కృష్ణా! దీనుడనైన నాకిషయమై సుదాముని వలె కృపచే నగుము. నాబుద్ధియందు కుబ్జవలె నగుము. నాపాప విషయమై బకాసురునకు వలె నగుము.

శ్లో॥ హంసవ ద్వ్యసనే కంసవ చ్ఛత్రులే మహామాత్ర శత్రుబలే
కష్టే శకటవద్భవ కృష్ణసుకీర్తౌ చ యాజ్ఞసేనీ వత్. ౫౯

గీ॥ వ్యసనములు నీక్నగా రాజ హంస నగుము
కంసునకు వలె శత్రుసంఘమున నగుము
శకటునకువలె నాదు క ష్టముల నగుము
కృష్ణ నగురీతి నాకు స త్కీర్తి నగుము. ౫౯

తా॥ ఓ శ్రీకృష్ణా నావ్యసనములను పోగొట్టుటకు హంసమునవలెను, యిచ్చట నాశత్రుసంఘమునందు కంసునకువలెను, నా కష్టములను దీర్చుట విషయమై శకటాసురునకువలెను, మంచికీర్తి నాకుఁ గలుగఁజేయుటకు ద్రౌపదీదేవికి వలెను నిత్యమునగుము.

అనగా హంసము పాలును నీరును వేరుజేసినటుల నా మనో వ్యసనముల నేరేయుము. నాశత్రువులను కంసునివలె సంహరింపుము. శకటాసురుని దన్నినటుల నాకష్టముల నష్టముజేయుము. ద్రౌపదీదేవికి కీర్తినొసంగినరీతి నాకు మంచికీర్తిని విస్తరింపఁజేయుము.

శ్లో॥ పార్థానా మపి దూత్యాదవమంకింతే మహావనం నాథ
క్రోధము ఖశక్యః కింతే మంతుర్మమ భోఁ ఉలూఖలే బంధాత్. ౬౦

క॥ నను రక్షించుట కుంతీ
తనయుల దౌత్యంబుకన్న దక్కువపనియా
మును రోలఁగట్టుటకు మిం
చిన భారమ నామతప్పు చేకొన కృష్ణా. ౬౦

తా॥ ఓ శ్రీకృష్ణా! నీకు నన్నురక్షించుట పాండవులకు దౌత్యము సేయుట కంటె తక్కువపనియా, నాయపరాధములను సహించుట నుటూఖలబంధముకంటె సహింపరానిదా.

శ్లో. చందన పంకా దపి మే వందన మానందదాయి కింనస్యాత్
పృథుకాన్ముష్టి ప్రమితాత్ పృథుకిం నభవే త్త్వార్చనం దేవ.

గీ. చందనపు పూతకన్న నా ♦ వందనంబు
నీకు నానందమిడదె యో ♦ నీలవర్ణ
పిడికెడటుకులకన్న నె ♦ క్కుడుది గాదె
సకలహితముగు నీపదా ♦ ర్చనము కృష్ణ. ౯౧

తా. ఓకృష్ణా! మంచిగంధపు పూతకంటె నా వందన మానందము నందచేయుదా! పిడికెడటుకులకన్న నీయర్చనము ఘనమైనదిగాదా!

శ్లో. యదిమమపాపమమేయం చింతయ న్నాముపేక్షసే కృష్ణ
కం దేవం యాముగతిం వందేత్వర్ధ్యైవ చరణౌతే. ౯౨

గీ. కలుష మెక్కుడు నాయందు ♦ గలదటంచు
నీ వుపేక్షించెదేని యే ♦ దేవుగొలుతు
గాన నెల్లవిధంబుల ♦ నేను నీదు
పాదపద్మములకు జేతు ♦ వందనంబు. ౯౨

తా. ఓ శ్రీకృష్ణా! నాయందెక్కుడు పాపముగలదని యెంచుచు నుపేక్షించెదేని నేనన్యులొక్కరు దిక్కు లేరు గావున నెల్లవిధముల నీ పాదపద్మములకుఁ జూచి నమస్కరించుచున్నాను. ౯౨

శ్లో. వసుసంఖ్య త్రిశిఖాన్విత వసుధాపుర గాష్టపత్ర పద్మస్య
తటిదాభకర్ణికాంతః స్ఫుటితాగ్నిపురాంతరస్థ హరి రవ్యాత్. ౯౩

తా. ముందు త్రికోణమును తరువాత షట్కోణమును పిమ్మట భూపురమును దానిమధ్య నష్టదళపద్మమును గలిగి యామధ్య కర్ణికాంతరస్థుడగు శ్రీకృష్ణుడు నన్నురక్షించుగాక.

ఇది శ్రీకృష్ణయంత్రము. ఇట్టి యంత్రాధిదేవత యగు శ్రీకృష్ణుడు మమ్ము రక్షించుగాకయని కవియభిప్రాయముగ తోచును, దీనికి పద్యమనుకూలముగ లేకుండుటచే వ్రాయబడలేదు.

శ్లో. ద్వారవతీపురమధ్యే స్ఫురతిగృహే రత్నమణ్టపే మహితే

కూలే మణిమయ సదోద్యానే స్వర్ద్రుస్సరోజపీఠస్థః. ౬౪

గీ. ద్వారకామధ్య మణి సరో ♦ వర తటమున
స్వర్ద్రుమాదిని మణిమంట ♦ ప యుతమైన
సౌధమున బంకజాసన ♦ స్థాయియైన
కృష్ణదేవుండు మమ్ము ర ♦ క్షించుగాక. ౬౪

తా. ద్వారకాపుర మధ్యమున మణిమయ సరస్సుల కూలంబున కల్పవృక్షము మొదలగు పూజ్యమైన రత్నమంటపముతో గూడిన మణిమయసౌధమందు పద్మాసనాసీనుడైయున్న శ్రీకృష్ణదేవుడు మమ్ము రక్షించుగాక.

శ్లో. కిసలయ మదలయకారీ చరణ నఖ సుధాంశు ధింకారీ
మణిముకుర దర్పహారీ జానుభ్యా మూరు [illegible] తి భ [illegible] హారీ ౬౫

గీ. పల్లవంబుల నిరసించు ♦ పాదములును
శశిని నిరసించు నఖములు ♦ స్వర్ణ రత్న
దర్పణ హరము జానువుల్ ♦ డిగిన కాంతి
గల తొడలుగల శ్రీకృష్ణుం ♦ గలసె మనసిని. ౬౫

తా. చిగురుటాకులను నిరసించు పాదములును చంద్రుని తిరస్కరించు నఖములును రత్నదర్పణముల దర్పము నణచు జానువులును అధికకాంతిగల యూరువులును గలిగి ప్రకాశించుచున్న శ్రీకృష్ణుని మనంబున దలంచుచున్నాను.

శ్లో. త్రివళీ లలితవలగ్నో గభీరనాభీ సరస్సురద్భాగః
శ్రీవత్సాంచితవక్షః [illegible] శోభా [illegible] హారః. ౬౬

క. నడుమున రేఖాత్రయమును
గడు లోతగు నాభి సరసు ♦ గల యుదరంబున్
వెడదయురంబున మచ్చయు
గడు సుందరరూపు గలుగు ♦ కృష్ణునిం గొలుతున్. ౬౬

తా. మూడు రేఖలతో గూడిన నడుముగలవాడును గంభీరమైన నాభీసరస్సుతో ప్రకాశించుచున్న యుదరము గలవాడును, శ్రీవత్సమను

పుట్టుమచ్చతో గూడిన వక్షస్థలముతో ప్రకాశించువాడును, నిరుపమానుడు నైన శ్రీకృష్ణదేవుని గొలుచుచున్నాను.

శ్లో. ఆజానులంబిబాహూ రాజానుగుణై స్సులక్షణైః కరయోః
సహితో నిగూఢజత్రు స్సహితో గ్రీవా ప్రభాభరణేన. ౨౫

గీ. జానువులనంటు బాహుస్థితి ♦ సకల రాజ
లక్షణాంచిత కరములు ♦ లలితగూఢ
జత్రు డమలాభరణ యుక్త♦సరస గళుడు
కృష్ణదేవుండు మమ్ము ర♦క్షించు గాక.

తా. జానువుల పర్యంతము పొడవైన కరములును, కనబడకయున్న చీలమాడలును కాంతిగల యాభరణములతో గూడిన కంఠమును గల శ్రీకృష్ణదేవుడు మమ్ము రక్షించుగాక.

శ్లో. పద్మప్రతిభటవదనో రదనోద్యత్కాంతి చంద్రికా హృద్యః
కర్ణాంతాయతనేత్రః పల్లవ సచ్ఛాత్ర దశనవసన శ్రీః. ౨౬

క. నెలఁబోలెడు మోమును వె
న్నెలఁబోలెడు దంతకాంతి ♦ నిశ్చయముగ వీ
నులనంటు కనులు కిసలయ
ముల వలె పెదవులను గలుగు ♦ మూర్తిం గొలుతున్. ౨౬

తా. చంద్రునివంటి ముఖమును, వెన్నెలవంటి దంతకాంతియు, ఆకర్ణాంతవిశాల లోచనములును, చిగురుటాకులవంటి పెదవులును గలుగు శ్రీకృష్ణమూర్తిని సేవించెదను.

శ్లో. అనుపమ చుబుకమనోజ్ఞః చంపక సంపత్ప్రణాకరప్రఘాణః
అంసాంతలంబికర్ణః కించిత్కుటిలాంత కేశ సంపన్నః. ౨౭

గీ. అందమగు గడ్డమును చంప♦కాభనాస
మును భుజాంసద్వయమ్మున♦దనరు చెవులు
కొంచెముగ వక్రిములగు ముం♦గురులు గలిగి
నట్టి శ్రీకృష్ణు ననుదిన ♦ మాశ్రయింతు. ౨౭

తా॥ నిరుపమాన సౌందర్యము గల గడ్డమును, సంపంగి పుష్పమువంటి నాసికయును భుజకీర్తుల నంటియున్న కర్ణములును, కొంచెము వంకరగల ముంగురులును గల శ్రీకృష్ణు ననుదినము నాశ్రయించుచున్నాను.

శ్లో॥ మందస్మిత గాంగజత్రే నిమజ్యనిటలే సిషే కుమపఃఫలకే
కందర్పస్య క్రీడా దర్పణ విభ్రమ విధాయి గండతలః. ౭౦

గీ॥ మందహాసమనెడు ♦ మందాకినిఁ మునింగి
నిటల ఫలకమందు ♦ నిలచి యుండిన
దర్పణంబు రీతి ♦ దనరు గండస్థలు
కృష్ణదేవు నాశ్ర ♦ యింతు నెపుడు. ౭౦

తా॥ మందహాసమనెడు గంగాజలంబున మునింగి నిటలఫలకమందు నివసించి మన్మథునకు క్రీడాదర్పణమువలె ప్రకాశించు గండస్థలములుగల శ్రీకృష్ణదేవు నెల్లప్పుడు నాశ్రయింతును,

శ్లో॥ స్మరసజ్జిత కంకణాకిర వల్లీచాపాత్సరోజ నక్త్రాసు
ప్రసరత్కా యుజ శరతా భ్రమకారీ లోచనాంత రుచిపాత్రైః ౭౧

తే-గీ॥ పద్మముఖులయందుఁ ♦ వైచిన కరలతా
మదనచాపమున న ♦ మరినములగు
తనదు చూపులను మ ♦ దన బాణముల నేయు
కృష్ణదేవు నాశ్ర ♦ యింతు నెపుడు.

తా॥ పద్మముఖులయందు ప్రేమచే జేర్పఁబడిన కరలత యనెడు మన్మథచాపమున తనచూపులనెడు మన్మథ బాణములను ప్రసరింపఁజేయు మున్న శ్రీకృష్ణదేవు నెల్లప్పుడు నాశ్రయించెదను.

శ్లో॥ ధృతకనకచారువర్ణః కమనీయ పదార్థ పుంజమూర్ధన్యః
భువనేష్వనన్య సదృశః వచనైర్లలితైర్విమోహయన్ సుదృశః

గీ॥ మేల్మి బంగరువలె మేను ♦ మెరయువాఁడు
శిరముపైఁ గేకి పింఛము ♦ దాలువాఁడు

అసదృశుడు మృదువాక్యమ్ములాడి సతుల
హృదయములు రంజిలఁగ జేయు కృష్ణుఁ గొలుతు. ౭౨

తా. మేలిమి బంగరువంటి శరీర కాంతియు శిరమున కేకిపింఛము
ను గలవాఁడును లోకములయం దసమానుడును మృదువైన మాటలచే
గాంతల వలపించువాడును నైన శ్రీకృష్ణుఁ గొలుచుచున్నాను.

శ్లో. సారో లావణ్యానాం పూరో నేత్రప్రమోద లహరీణాం
మారోత్తర సౌందర్యః దూరోత్సారిత నతార్తి రవధార్యః ౭౩

గీ. అందముల కాది లోచనానందవీచి
కాప్రవాహము మారధిక్కారరూపు
డఖిల భక్తజనాళి పీడాపహారి
యైన శ్రీకృష్ణ దేవు నిత్యముఁ గొలుతు.

తా. లావణ్యములకు సారమైనవాడును నేత్రానందతరంగములకు
ప్రవాహమైన వాడును, మన్మథుని మించిన సౌందర్యము గలవాడును,
దూరముగ దరిమివేయఁబడిన భక్తుల పీడలు గలవాఁడును నైన శ్రీకృష్ణదే
వుని నిత్యముగ గొలుచుచున్నాడను.

శ్లో. మణిమకుటహార కాంచీ కంకణ కటకాంగుళీయ మంజీరైః
మండిత తనురాభరణై ర్గండప్రతిఫలిత కుండలశ్రీకః. ౭౪

గీ. రత్నమకుటము గాంచి హారములు గంక
ణములు కడియమ్ము లంగుళీయములు నంది
యలనలంకృత తనుడు గండాంతరముల
కుండలద్యుతిఁ దనరు కృష్ణుండు బ్రోచు. ౭౪

తా. రత్నకిరీటము హారములు మొలనూలు కంకణములు కడియ
ములు నుంగరములు నందెలు మొదలైన యాభరణాలంకృత శరీరుండు
ను గండస్థలములయందు ప్రతిఫలించుచున్న కుండలముల కాంతి గలవా
డు నైన శ్రీకృష్ణుడు నన్ను రక్షించుగాక

శ్లో. అమ్లానదివ్యమాల్యో హరిణమదాంచిత లలాట రమణీయః
స్మితపటీర సుగంధః పీతపటీరమ్య మధ్యకమనీయః. ౭౫

గీ. తలతు నవగంధ మాల్య సుం ♦ దర లలాట
లసిత కస్తూరికా సు తి ♦ లకు బటీర
పరిమళాంచిత దివ్య సుం ♦ దర శరీరు
నమల పీతాంబరాలంకృ ♦ తాంగు గృష్ణు. ౭౫

తా. వాడని పుష్పమాలికలు గలవాడును, కస్తూరికాతిలక శోభిత నిటలుండును, స్పష్టమైన సుగంధపు పూతచే పరిమళము గలవాడును, పీతాంబరముచే శోభిల్లుచున్న మధ్యముచే రమణీయమైనవాడును నైన కృష్ణుని దలంచుచున్నాను.

శ్లో. అతనుతనుకాంతి సింధౌ పద్మాం నీరభ్రమాయుతం చక్రం
హంసాయుతం చ శంఖం బిభ్రద్భృంగాయుతాం చ రుచిరగదాం.

గీ. మదన తనుకాంతి యను సింధు ♦ మధ్య పద్మ
మనగ జలమున సుడియన ♦ నలరు చక్ర
మమల హంసాభ శంఖంబు ♦ విమల వీచి
కాభ మగు గద గలుగు శ్రీ ♦ హరి దలంతు. ౭౬

తా. మన్మథునివంటి శరీర కాంతియనెడు సింధువునందు పద్మమును బోలినట్టి సుడివంటిదైన చక్రమును హంసమువంటి శంఖమును తరంగములవంటి గదను ధరించిన శ్రీహరిని దలంచెదను.

శ్లో. మణిగణమండిత దయితా స్తనసమతామేష కాంక్షతీతి ధియా
కృత్వోరమణిభరమనిశం వామేన పదా సంస్పృశత్ కలశం. ౭౭

గీ. మణిగణాలంకృతోరు ప ♦ ద్మాకుచముల
సమత నిది గోరు నను బుద్ధి ♦ స్వర్ణ రత్న
కలశమును వామపాద పం ♦ కజము చేత
బడగ దన్నిన బాలగో ♦ పాలు గొలుతు. ౭౭

తా. రత్నహారములచే నలంకరింపబడిన తనప్రియురాలి స్తనములతో నిది సామ్యమును గోరుచున్నదను బుద్ధిచే రత్నకలశమును వామపాదముతో దన్నుచున్న గోపాలబాలుని గొల్చెదను.

శ్లో. పరితః పద్మను ఖీభి ర్మణిఘటముఖ జాతరత్న ధారాభిః
అభిషిచ్య మానమూర్తిః కృష్ణః కుర్యాన్మనం సదా హృష్టః

గీ. గోపకాంతామణులు గుమి గూడి రత్న
కలశములచేత రత్నధారలను మీఁద
ప్రేమ నభిషేక మొనరింప ప్రీతినొందు
కృష్ణు డానంద మొసఁగి రక్షించుఁగాక. 29.

తా. గోపికా స్త్రీలు పరివారముగ జేరుకొని రత్నకలశములనుండి రత్నధారలచే నభిషేకింప నానందించుచున్న శ్రీకృష్ణదేవుఁడు మనస్సెల్లప్పుడు నానందింప జేయుఁగాక!

షట్కోణాన్తస్స్థాన ధ్యానము.

శ్లో. పావకకోణః షట్కోణానాం ... శ్రీరిభా మిష్టా
హృదయాంగి దేవతాము ఖైరంగైః ... ఋద్ధిం పరివారా

గీ. కార్తికద్యుతి షట్కోణ మధ్యసీమ
కోణవాసిని శ్రీ ... గోపాలు
నరయ పరివార దేవత యగుచు మీఱి
సాఁగి దేవత బ్రోచు నీ మానసమును.

తా. కార్తికప్రభ గలదియు, షట్కోణమధ్యాన్తస్థయకోణవాసినియు, శ్రీకృష్ణ పరివార దేవతయు నగు హృదయాదులగు దేవత మనస్సెల్లప్పుడును దయతో బ్రోచుఁగాక.

శ్లో. రక్షఃకోణనివిష్టా ... ఆగ్నేయాదిష్వస్త్రా
భాసా హాసవతో శ్రీ శ్రీపతి సేవింతా ... హృద్యాంగీ. 30

గీ. నైఋతిస్థానవాసిని నగుచు వైరి
సమరకీర్తియు హరిసేవ నవుపుపనియు

శ్రీకృష్ణార్చాష్టోత్తర శతకమ్.

నతి మనోహరాంగాత్రి హృ ♦ ష్టాంతరంగ
యైన మూర్ధాంగ దేవతా♦యరసి బ్రోచు.

తా. నైఋతికోణమందున్నట్టియు శరీర కాంతిచే చంద్రుని దిరస్కరించునదియు, శ్రీకృష్ణసేవాసక్తురాలును నైనమూర్ధాంగ దేవత నన్ను రక్షించుగాక.

శ్లో. వారుణ కోణనికేతాం సారుణ సోదర్య కేతనే నిరతా
కువలయపత్రనిభాంగీ కలయతు చూడాంగ దేవతా కుశలమ్. ౮౦

గీ. వరుణదిక్కోణవాసిని ♦ వనజబాంధు
శశిధరధ్వజ కువలయ ♦ సమశరీర
యైన చూడాంగదేవత ♦ యనుదినంబు
కుశలములొసంగి రక్షింప ♦ గోరుచుండ. ౮౧

తా. వారుణకోణమందున్నదియు, సూర్యచంద్రులు ధ్వజముగ గలదియు, కలువ రేకులవంటి కాంతిగల శరీరముగలదియు నైనచూడాంగ దేవత మాకు కుశలమొసంగు గాక.

శ్లో. మారుతకోణ వాసా నారత కంసారి సేవనాభ్యాసా
వాసవ నీలసమాభా దిశతు వర్ష్మాంగ దేవతా మనసి. ౮౨

గీ. వాయుకోణ నివాసిని ♦ వాసుదేవ
పాదసేవా నిరంతరా ♦ భ్యాస యింద్ర
నీలమాణిక్యరుచిదేహ ♦ నిలుపుగాక
మదిని వర్ష్మాంగ దేవత ♦ మమత తోడ.

తా. వాయువ్య కోణవాసినియు, నిరంతర శ్రీకృష్ణ చరణారవింద సేవనాభ్యాసురాలును, మహేంద్ర నీల మాణిక్యములవంటి శరీర కాంతి గలదియు నగు వర్ష్మాంగదేవత నామనస్సునందుండుగాక.

శ్రీకృష్ణాష్టోత్తర శతకము.

శ్లో. శాంభవకోణాధారా మాంభవ పీడావిముక్త మాతనుతాం
నేత్రాంగ దేవతా శ్రీకృష్ణాంగీకృత నిజస్వభావ గుణా. ౮౩

గీ. కృష్ణదేవుని చేత నం। గీకృత స్వ
భావ గుణయుక్త భవకోణ। వాసినిగను
దనరు నేత్రాంగ దేవత। జనన మరణ
ముక్తునిగ జేసి నన్ను దా। బ్రోచుగాక. ౮౩

తా. ఈశాన్యకోణాధారురాలును, శ్రీకృష్ణునిచే నంగీకరింపబడిన నిజస్వభావ గుణములుగలదియు నైన నేత్రాంగ దేవత నన్ను జననమరణ విముక్తునిగ జేయుగాక.

శ్లో. పురుహూతకోణభవనా గుణకృత గోవింద భక్తరాజ్యవనా
అస్త్రాంగ దేవతా మే నిస్త్రాసత్వం తనోతు దహనవిభా. ౮౪.

గీ. ఇంద్ర కోణనివాసిని। కృష్ణపాద
భక్త జనరక్షణ దక్షిణ। పావకాభ
మైన యస్త్రాంగ దేవత। మాంద్యగమన
భయము బోగొట్టి నన్ను గా। పాడుగాక. ౮౪

తా. ఇంద్రకోణ నివాసినియు జగద్గురువగు శ్రీకృష్ణ పాద భక్త జనులను సంరక్షించునదియు అగ్ని సమానకాంతిగలదియు నైనయస్త్రాంగ దేవత నా భయమును బోగొట్టుగాక.

అష్టదళాధిష్ఠాన దేవతా స్తుతి.

శ్లో. ధ్యాయామి వాసుదేవం ద్వితీయావరణావృతౌ ఘనచ్ఛాయం
భవ్యకరం స్వాంభజతాం నవ్యగుణం హవ్యవాహదళమూలే.

గీ. అగ్నిదళమూలమున ద్వితీ। యావరణము
నందు మేఘాభు భక్త క। ల్యాణదాయి
నవ్యగుణు వాసుదేవు మ। నంబులోన
ధ్యానమొనరింతు నిత్య మ। త్యంతభక్తి. ౮౫

తా. ఆగ్నేయ దళ మూలమున ద్వితీయావరణమందు మేఘశ్యామల విగ్రహుండును సేవక శుభప్రదాతయు నవనవమైన గుణములుగలవాడును నైన వాసుదేవుని ధ్యానించెద.

శ్రీకృష్ణార్యాష్టోత్తర శతకమ్.

శ్లో. ఆశరపతి దళమూలే వాసవపతి కోటి భాసురాకారం
సంపద్వర్షణనిరతం సంకర్షణ మాశ్రయే సదా నమతాం. ౮౬

గీ. నిఋఋతి దళాది రవికోటినిభుడు భక్త
జనములకు సంపదలను వరముగ గురియు
నట్టి సంకర్షణస్వామి ననుదినంబు
నాశ్రయించెద నా యభీష్టార్థములకు. ౮౬

తా. నైఋతి దళమూలంబున కోటిసూర్య ప్రకాశ మానుడును భక్తజనులకు సకలసంపదలనువరముగగురియుసంకర్షణదేవునాశ్రయించెద.

శ్లో. సామీరపత్రమూలే స్వామీ జగతాంవసన్ దయావాసః
ప్రద్యుమ్నః పాలయతాం భద్రం కుర్వన్ స్వమిత్రభావయతాం.

గీ. వాయుదళమూల వాసి సర్వప్రపంచ
నాథుడు దయాహృదయుడు ననాథనాథు
డాశ్రితుల కిహలోక కళ్యాణదాత
యగుచు భావించు ప్రద్యుమ్నుడను దినంబు. ౮౭

తా. వాయవ్యదళమూలంబుననివసించియున్న వాడును, జగన్నాథుండు ననాథనాథుండును ఆశ్రితుల కిహలోకమునందు సకలశుభముల నిచ్చువాడును నగుచు ప్రద్యుమ్నుడు నిరంతరము బాలించుగాక.

శ్లో. ఈశానపత్రమూలే నాశాయ శుచాం వసన్ భవే దేవ
సతమాలపత్రతనుమా ననిరుద్ధ శ్శ్రేయసేఽత్ర సన్నద్ధః ౮౮

గీ. శాంభవీపత్ర నిలయుడై సకలభక్త
జాల దుఃఖవిదారి తమాలపత్ర
దేహమున నొప్పు ననిరుద్ధ దేవుడిచట
నిలచి మాకు శుభంబులు గలుగ జేయు. ౮౮

తా. ఈశాన్య దళ మూలమున నివసించియుండి భక్తజనులకు శోకములు నశింప జేయుచుతమాలపత్రములవలె నల్లనైన దేహముగల వాడైన యనిరుద్ధదేవు డిచ్చట నున్నవాడై శుభము లొసంగుగాక.

శ్లో. పత్రేష్వష్ట సుభక్త్యా శాంతిశ్శ్రీ రథ సరస్వతీ చరతిః
క్రమశక్తింతి చరణా మనుశరణం భవతు నిస్తులా భరణా. ౮౯

శ్రీకృష్ణాష్టోత్తర శతకమ్.

గీ. శాంతి లక్ష్మి రతీ సర ♦ స్వతుల రూప
ములను శాంఘ్రియు నగుచు న♦మూల్య భూష
ణాంగియై యష్టదళము ల♦నధివసించు
చక్రదేవత నన్ను ర♦క్షణము సేయు. ౮౯

తా. అష్టదళములయందును భక్తిచే శాంతి శ్రీసరస్వతి రతీ దేవతారూపమై క్రమముగ జింతింపబడిన చరణములు గలదియు నమూల్యాభరణాలంకృతురాలు నైన శ్రీకృష్ణ యంత్రాధిష్ఠాన దేవత నాకు శరణ మగుగాక. ౮౯

రుక్మిణ్యాద్యష్ట లక్ష్మీస్తుతి.

శ్లో. మధ్యం దక్షిణపత్రక మధ్యాసీనా సుమధ్యమాశ్లోకేః
రుక్మమదహారి వర్ణా రుక్మిణ్యంబాతు వర్ధిత స్వర్ణా. ౯౦

గీ. చక్రమున యామ్యదళసీమ ♦ సయును హేమ
వర్ణయును వర్ధితస్వర్ణ ♦ వాసుదేవు
పట్టమహిషియు నై యొప్పు ♦ పంకజాక్షి
రుక్మిణీదేవి దయ నన్ను ♦ బ్రోచుగాక. ౯౦

తా. శ్రీకృష్ణచక్రమధ్యమున దక్షిణదళ మధ్యస్థురాలును, బంగారువర్ణముగలదియు సువర్ణవృద్ధిసేయునదియు శ్రీకృష్ణుని పట్టమహిషియునై యొప్పు రుక్మిణీదేవి దయతో నన్ను రక్షించుగాక.

శ్లో. ఉత్తరదళ కృతవాసా మత్తమతంగజ మదాపహారి గతిః
ద్యుతిహ్రత మరకతదంభానతమిహమాం పాతుసత్యభామాంబా

గీ. ఉత్తరదళాధి వాసిని ♦ మత్తగజమ
దాపహరయాన మరకతా ♦ త్యంతరుచిర
దేహ యగు సత్యభామాంబ ♦ దీను నమ్రు
నన్ను రక్షించుగాక దీ ♦ నత్వ ముడిపి. ౯౧

తా. ఉత్తరదళ నివాసురాలును, మదపుటేనుగు మద మడంచు గమనముగలదియు, మరకత మాణిక్యపుంజమువంటి శరీర కాంతి గలదియు నైన సత్యభామ నమ్రుడనైన నన్నురక్షించుగాక.

శ్లో. పూర్వదళ మధ్యవసతి ర్నీలియదూజాంబవతిస్య నాగ్నజితీ

శ్రీకృష్ణాష్టోత్తర శతకము.

జాంబూనదసమగాత్రీ స్వాంబా భూయాత్సతతశుభదాత్రీ. ౯౨

గీ. పాకశాసన దిగ్దళ ♦ వాసయాద
వాధిపతియైన కృష్ణున ♦ ర్ధాంగి స్వర్ణ
వర్ణ రుచిరాంగి మాకు శు ♦ భముల వృద్ధి
నాగ్నజిత్యంబ సేయు మనః ప్రియముగ, ౯౨

తా. తూర్పుదళ మధ్య నివసించినదియు యాదవప్రభు వైన శ్రీకృష్ణుని భార్యయు, సువర్ణమువంటి శరీరము గలదియు నైన నాగ్నజిత్యాంబ మాకు శుభములను వృద్ధి సేయుగాక.

శ్లో. పావకదళవాస్తవ్యా పావనకీర్తి ర్మురారికృత భవ్యా
మరకతరుచిరుచిరామే రచితానందా ప్రసూ స్సునందాస్తు. ౯౩

గీ. పావకదళాధివాస పా ♦ వనసుకీర్తి
కృష్ణదేవుని చేత ర ♦ క్షింపబడుచు
మరకతముబోలు కాంతిచే ♦ వరలుచున్న
యీ సునందాంబ నాకు నా ♦ హ్లాదమొసగు ౯౩

తా. పావకదళ వాస్తవ్యురాలును, పవిత్రమైన కీర్తిగలదియు, మురారిచే సంరక్షింపబడినదియు, మరకత మాణిక్యముల వలె మనోహరురాలును నైన సునందాంబ నాకు నానంద మొసంగుగాక.

శ్లో. పుణ్యజనదిగ్దళస్థా నైపుణ్యం మే దదాతు హరిరమణీ
తనువిహిత హేమనిందా జననీ లోకస్య మిత్రవిందాఖ్యా. ౯౪

గీ. నైఋతి దళాధివాసయు ♦ నాగశాయి
భార్యయు సువర్ణవర్ణయు ♦ సర్వలోక
జననియగు మిత్రవింద నా ♦ కనుదినంబు
నిపుణతయొసంగి నన్ను ర ♦ క్షించుగాక. ౯౪

తా. నైఋతి దిగ్దళస్థురాలును శ్రీకృష్ణుని భార్యయు సువర్ణమును తిరస్కరించు శరీరము గలదియు, లోకజననియు నైన మిత్రవిందాదేవి నాకు నైపుణ్య మొసంగుగాక,

శ్లో. పశ్చిమపత్రాభిగతా నిశ్చిను యాన్మానతం హరేర్దయితా
శ్యామలదేహ ప్రీతా కోమలచరితా సులక్షణా మాతా. ౯౫

శ్రీ కృష్ణార్యాస్తోత్ర శతకమ్.

గీ. పశ్చిమదళాధివాసగో పాలకృష్ణు
నకు ప్రియాంగన నీలవ ర్ణయు సుహృష్ట
మృదులమగు చరితమ్ము గ లదియు నైన
యా సులక్షణ నను భక్తు డనుచు బ్రోచు. ౯౫

తా. పశ్చిమదళాధివాసినియు శ్రీకృష్ణునకు ప్రియురాలును నల్లని శరీరము గలదియు, సంతుష్టురాలును, మృదువైన చరిత్రము గలదియు నైన సులక్షణాంబ నన్ను భక్తునిగ నిశ్చయించుగాక.

శ్లో. అనిలచ్ఛదవాసరతాం కమలచ్ఛదలోచనాంజగన్నేతుః
చామీకర నిభభాసం క్షేమీనత్వాస్మి జాంబవత్యంబాం. ౯౬

గీ. వాయుదళవాసినియు యదు పతుని భార్య
స్వర్ణవర్ణ సమాన భా స్వచ్ఛరీర
యగుచు నొప్పెడు జాంబవ త్యంబకేను
వందనము జేసి కుశలము నందువాడ ౯౬

తా. వాయవ్యదళవాసినియు శ్రీకృష్ణదేవుని భార్యయు బంగారుకాంతిగలదియు నైన జాంబవత్యంబను గూర్చి నమస్కరించి క్షేమమును బొందుచున్నాను.

శ్లో. శాంకరదిగ్దళసదనాం శాంకర భోగాం భజామి దనుజారేః
మాంశరమాత్రసుశీలాం మరకతభాసాంసతాం సమనుకూలాం. ౯౭

గీ. ఈశదిగ్దళ వాసిని కృష్ణు భార్య
మరకతద్యుతి దేహ స త్పురుషులకును
మిగుల ననుకూలురాలయి మెలగుచున్న
యా సుశీలాంబ నేను ని త్యము భజింతు. ౯౭

తా. ఈశాన్యదిగ్దళవాసినియు, శ్రీకృష్ణుని భార్యయు, మరకతకాంతిగలదియు సత్పురుషుల కనుకూలురాలు నైన యా సుశీలాంబను భజించుచున్నాను.

శ్లో. అష్టదళాంతరనిష్ఠాః షట్మహిషీః శ్యోక్షనిష్ఠర శ్రవసః
నష్టైశ్వర్యందధతాం స్సైవః కులమిహ హరిచయ్యామమ

గీ. దేవకీసుతు పట్టపుదేవులైన
యష్టలక్ష్ములు నష్టదళాధివాస
లగుచు నాపాప సంఘములణచి యష్ట
భూతుల నొసంగి నన్ను బ్రోచు చుంద్రు. ౯౮

తా. శ్రీకృష్ణదేవుని పట్టపుదేవులైనయెనమండ్రుగురును. అష్టదళముల యందున్నవారలై నాయొక్క పాపసంఘముల నశింపజేసి యష్టైశ్వర్యముల నొసంగుదురుగాక.

శ్లో. వసుపత్రాంత నిషణ్ణా షోడశ సాహస్రసంమితా స్సహితాః
నరకధ్వంసి గృహిణ్యో నరకా త్ప్రతుంతుపావనాగ్రణ్యాః, ౯౯

గీ. షోడశ సహస్ర సంఖ్యచే సొంపుమిగిలి
యష్టదళవాసినులును మహాపవిత్ర
లైన శ్రీకృష్ణదేవుభార్యలుముదమున
బ్రోచెదరుగాక నిరయముబొందకుండ. ౯౯

తా. పదియారువేల సంఖ్యగలిగి కలశి యష్టదళములయందున్నవారలును మహాపవిత్రలునైన శ్రీకృష్ణుని భార్యలు నన్ను నరకమునుండి రక్షించెదరుగాక.

శ్లో. కుందోనీలముకుందౌ మకరానందౌ చ కచ్ఛపః శ్శంఖః
పద్మశ్చాష్టౌనిధయః పాంతు సదా పంచమావృతిం ప్రాప్తాః.

గీ. కుంద కచ్ఛప మకర ముకుందనీల
వర సరోరుహ శంఖముల్వరుస నష్ట
నిధులు దగ బంచమావృతి నిలచియుండి
బ్రోచుగావుత నన్ను సంపూర్ణ దయను. ౧౦౦

తా. కుంద నీలముకుంద మకర వరకచ్ఛప శంఖపద్మములను నెనిమిదినిధులును బంచమావరణమందుండి నిత్యమును నన్నురక్షింతురుగాక

శ్లో. వాసవవహ్నిత వహశమనా అశరపతిపాశివాయు ధనదేశాః
నిష్ఠాస్వస్వదిశాయాం షష్ఠావరణే హరంత్వనిష్టాని. ౧౦౧

గీ. శతముఖుండగ్ని యముడు నైఋతియు పాశి
వాయు ధనదాది యష్టదిక్పాలురాత్మ

శ్రీకృష్ణార్యాష్టోత్తర శతకమ్.

దిశల సప్తావరణమున • జెజిల్లి
కృప వసిష్ఠమ్ములఁ దోల • గింత్రుఁగాక. ౧౦౯

తా. ఇంద్ర అగ్ని యమ నిఋఋతి వరుణ వాయు కుబేర యీశానులను సప్తదిక్పాలురు నారవ యావరణమునందు వారివారి దిశలయం దున్నవారలై యనిష్టములను దొలగింతురు గాక.

శ్లో. పవిశక్తిదండఖడ్గాః పాశోథాంకుశ గదేమహాశూలం
దిక్పతిశస్త్రాణ్యరీన్ వ్యక్ష్యయథా దాప్త సప్తావరణాం. ౧౦౨

గీ. వజ్రమును శక్తి ఖడ్గంబు • పాశ మంకు
శంబు గదయును శూల మ • హాధిపతుల
పరమహేతులు సప్తమా • వరణ నిలచి
శత్రువులద్రుంచి నన్ను ర • క్షణము సేయు. ౧౧౨

తా. వజ్రము, శక్తి, దండము, ఖడ్గము, పాశము, గద, మహాశూలము, అను నీదిక్పతుల యాయుధము లెనిమిదియు సప్తమావరణమునం దుండి శత్రుహననము జేయుగాక.

శ్లో. అహిభూష ణాహివైరీ ద్రుహిణ ప్రముఖానహీన భక్తిభృతః
మస్తకముకుళితహస్తాః సురాః స్తరామో మురారివినుతిపరాః

గీ. హర విరించి గరుత్మంతు • డాదియైన
భక్తులను మస్తకన్య • పాణులగుచు
హరిని నిరతంబు స్తుతియించు • నట్టి సురల
దలతు నెల్లప్పు డాత్మలో • దప్పకుండ. ౨౦౩

తా. ఈశ్వరగరుత్మద్బ్రహ్మాదిమహాభక్తులును శిరస్సులయందంజలు లుంచుకొని శ్రీకృష్ణస్తోత్రపరులైనసమస్తదేవతలను స్మరించుచున్నాడను.

శ్లో. ఆమ్నాయై రితిహాసై ర్నామ్నాం శతకేన వా సహస్రేణ
మునయో హరింస్తువంతః సునయో స్మామం వితన్వతా మతనుం

గీ. వేదములచేత నితిహాస • విధుల నామ
శతముచేతను దగ సహ • స్రమ్ముచేత
హరిని స్తుతియించు మునులు నా • కధికమైన
న్యాయ మొసగుదు రనుదిన • మతి ముదమున. ౧౦౪

శ్రీకృష్ణాష్టోత్తర శతకమ్.

తా. వేదములచేతను ఇతిహాసములచేతను అష్టోత్తర శతనామ స్తోత్రములచేతను సహస్రనామములచేతను హరిని స్తోత్రము సేయుచున్న మనుష్యులధికమైన వ్యాఖ్యను కలుగ జేయుదురుగాక.

శ్లో. అగ్రే యుగస్యైవ దృశోః కయాపి దృష్ట్యా విశుద్ధ మాచహ్యాడి
జనకం జగతాం కృష్ణం సనకముఖాన్నామి పశ్యతి స్సూరిణః.

గీ. అగ్రముస వర్తియుగమున • నాత్మలోన
జ్ఞానమున లోకజనకు నే • శవుని జూచు
సనకముఖ నిత్యసూరుల • నారితంబు
వందనమొనర్తు మిగుల నా • నందమునను. ౧౦౫

తా. ముందు నేత్రయుగముచేతను హృదయమున బరిశుద్ధమైన సదృష్టిచేతను. జగద్గురువగు శ్రీకృష్ణదేవుని జూచుచున్న సనకాది నిత్యులను గూర్చి నమస్కరించుచున్నాను

శ్లో. నిరతాలాస్యే ప్సరస స్సరసం సంగీత సప్తగంధర్వాన్
చారణ కిన్నర సిద్ధాన్ స్మరామి కృష్ణస్య దాస్యసన్నద్ధాన్ ౧౦౬

గీ. నందగోపాల దాస్య స • న్నద్ధులైన
లాస్య నిరతల నప్సర • లను సుగీత
సప్త గంధర్వులను సిద్ధ • చారణులను
కిన్నరుల స్మరియించెద • నేలు మోక్షా. ౧౦౬

తా. శ్రీకృష్ణ సేవా సన్నద్ధులై నిరంతర నాట్యకేళి నరిగిన నప్సరసలను సరసముగ గానము సేయుచున్న గంధర్వుల నేమ్మనను చారణకిన్నర సిద్ధులను స్మరించుచున్నాను.

శ్లో. నారద మంతః కలయే నారత మంభోజవాసినీ కమితుః
గాయంతం గుణనికరం స్వచ్ఛన్నం తదితరాన విచ్ఛన్నం. ౧౦౭

గీ. కమలసంవాసినీ మనః • కాముకుడగు
విష్ణు సద్గుణ గణ గాయ • విమలమూర్తి
తదితరమ్ములగోరని • తాపసియైన
నారద మునీంద్రుగొల్తు న • నారతంబు. ౧౦౭

కృష్ణానదీశ్వర శతకము

13662